సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం, 10, మే, 2024

ఎండల్లో హాయ్‌హాయ్





జిల్లా కేంద్రం పాడేరులో గురువారం భిన్న వాతావరణం నెలకొంది. మండు వేసవి అయినప్పటికీ ఉదయం 8 గంటల వరకు పొగమంచు కురిసింది. మధ్యాహ్నం వరకు భానుడు ప్రతాపం చూపాడు. సాయంత్రం వాతావరణంలో మార్పు చోటుచేసుకుంది. సుమారు గంట పాటు వర్షం కురిసింది. వాతావరణం చల్లబడటంతో వేసవి తాపం నుంచి ప్రజలు ఉపశమనం పొందారు. - సాక్షి, పాడేరు

న్యూస్‌రీల్

కుంభకోణాలకు చట్టబద్ధత కల్పించింది బీజేపీయే

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి



మాట్లాడుతున్న సీతారాం ఏచూరి

కూనవరం: కుంభకోణాలకు చట్టబద్ధత కల్పించింది ప్రధాని మోడీయేనని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. గురువారం రాత్రి స్థానిక పోలీసుస్టేషన్ మైదానంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అదాని, అంబానీలపై ఉన్న ప్రేమ రైతులపై లేదన్నారు. రూ.కోట్లలో రుణమాఫీ చేసిన ఆయన రైతులకు ఒక్క పైసా కూడా మాఫీ చేయకపోవడం దారుణమన్నారు. ఇతర పార్టీల్లో కుంభకోణాలకు పాల్పడిన నేతలు బీజేపీలో చేరితే పునీతులు అవుతారని దుయ్యబెట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సీపీఐ కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు, ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే కొవ్వాసి లక్మా, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, మండల నాయకులు పాల్గొన్నారు.

శ్రీరామానంద స్వామిజీ పాదయాత్ర



భక్తులతో పాదయాత్రగా జి.మాడుగుల చేరుకున్న శ్రీరామానంద స్వామిజీ

జి.మాడుగుల: లోక కల్యాణార్థం, హిందూ ధర్మపరిరక్షణలో భాగంగా చింతపల్లి మండలం కృష్ణాపురం శ్రీపాకలపాటి గురుదేవుల పీఠాధిపతి శ్రీ రామానంద స్వామిజీ చేపట్టిన పాదయాత్ర గురువారం జి.మాడుగుల చేరింది. ఈనెల 4వతేదీన చింతపల్లి మండలం కృష్ణాపురంలో ప్రారంభమైన ఈ యాత్ర చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు, జి.మాడుగుల మండలాల్లో సాగింది. శుక్రవారం పాడేరులో ముగుస్తుంది. ఈ సందర్భంగా మోదకొండమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో పాకలపాటి గురుదేవుల భక్తుల సంఘం అధ్యక్షుడు మత్స్యరాస మత్స్యరాజు, సరతా సేవా సమితి మండల ధర్మ ప్రసారక్ కె.బాలరాజు, వనవాసీ కల్యాణాశ్రమం సంఘటన కార్యదర్శి రామలింగంనాయుడు, పాకలపాటి గురుదేవుల సంఘం ప్రతినిధులు ఆతవశ్రీను, అడపా బాబూరావు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బంది తరలింపునకు ప్రత్యేక చర్యలు

అరకు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి అభిషేక్



ఎన్నికల సిబ్బందితో మాట్లాడుతున్న పాడేరు పీవో, రిటర్నింగ్ అధికారి అభిషేక్

అరకులోయ రూరల్: పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బందిని తరలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అరకు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి అభిషేక్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసెండింగ్ అధికారులు, ఇతర సిబ్బంది సకాలంలో సంబంధిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సెక్టోరల్ అధికారులను ఆయన ఆదేశించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలను 54 సెక్టార్లుగా విభజించామని తెలిపారు. రెండు మండలాలకు ఒకటి చొప్పున పాయింట్ ఏర్పాటుచేసి ఈవీఎంలను పంపిణీ చేస్తామన్నారు. సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సెక్టోరల్ అధికారులు ప్రత్యకంగా పర్యవేక్షించాలని సూచించారు. ఉదయం ఐదు గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించాలని, ఆ తరువాత 7గంటలకు పోలింగ్ ఎన్నికల పక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతీ రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని జిల్లా ఎన్నికల అధికారికి తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీవీ ఎస్. శర్మ, తహసీల్దార్లు సోమేశ్వరావు, సుధాకర్ పాల్గొన్నారు.

పచ్చ నేత.. యథేచ్ఛగా మేత

మన్యంలో మోసగాడు

మతం భాస్కర్.. రంపచోడవరం నియోజకవర్గంలో ఈయన పేరు తెలియని వారందరు.. చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో సిద్ధహస్తుడు. సొంతూరు రాజవొమ్మంగి మండలం అనంతగిరి. రంపచోడవరం టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి మిరియాల శిరీషాదేవికి భర్త. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తానని సుమారు రూ.కోటి వరకు గతంలో వసూలు చేశాడు.. ఆ సొమ్ముకోసం ఇప్పటికీ బాధితులు కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఆయన నేరచరిత్ర కూడా పెద్దదే. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడిన పలు కేసుల్లో నిందితుడు. నిరుద్యోగులకు మంచి జరగాలంటే భార్య శిరీషాదేవికి ఓటేయాలని ఇప్పుడు అభ్యర్థిస్తున్నాడు. అతను మాటలు నమ్మితే మన్యాన్ని మడత పెట్టేస్తాడని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

- 'రంప' అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి శిరీషాదేవి భర్త మతం భాస్కర్ అరాచకాలు
- గిరిజన నిరుద్యోగులతో చెలగాటం
- ఉద్యోగాలు ఇప్పిస్తానని రూ.కోటి వరకూ వసూలు
- డబ్బుల కోసం కాళ్లరిగేలా తిరుగుతున్న బాధితులు
- మధ్యవర్తుల నడుమ ఒప్పందం కుదిరినా చెల్లించని వైనం
- రాజవొమ్మంగి పోలీసుస్టేషన్ హెచ్‌సీపై దౌర్జన్యం కేసులో నిందితుడు
- జీడితోట దగ్ధం, అశ్లీల నృత్య ప్రదర్శన ఘటనలో కూడా అతనిపై కేసు నమోదు



మతం భాస్కర్

పాడేరు: సార్వత్రిక ఎన్నికల్లో రంపచోడవరం అసెంబ్లీకి పోటీచేస్తున్న టీడీపీ అభ్యర్థి మతం భాస్కర్ రాజవొమ్మంగి పోలీసు స్టేషన్‌లో నమోదైన పలు కేసుల్లో నిందితుడు. ఏజెన్సీలో గిరిజన యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తానని రెండేళ్ల క్రితం వారి నుంచి సుమారు రూ.కోటి వరకు డబ్బులు వసూలు చేశాడు. నియోజకవర్గంలోని రాజవొమ్మంగి, జడ్డంగి, దేవీపట్నం, వీఆర్‌పురం, డొంకరాయి, అడ్డతీగల గ్రామాల్లో ఆయన ఉచ్చులో పడి మోసపోయిన బాధితులు ఎంతోమంది ఉన్నారని ప్రచారం జరుగుతోంది.

- రాజవొమ్మంగి మండలం చికిలింత గ్రామానికి చెందిన గిరిజన యువకుడికి ఓ ఎయిడెడ్ స్కూల్లో టీచర్ పోస్టు ఇప్పిస్తానని రూ.3 లక్షల వరకు తన ఖాతాకు నగదు బదిలీ చేయించుకున్నట్టు సమాచారం. ఇందుకు మధ్యవర్తిగా వ్యవహరించిన టీడీపీకి చెందిన ఓ నాయకుడు ఇచ్చిన డబ్బులు తిరిగి ఇచ్చేయమని అడిగినట్టు సమాచారం. డబ్బులు ఇచ్చే వరకు అడగవద్దని హెచ్చరించినట్టు తెలిసింది.
- అడ్డతీగల మండలం దుప్పులపాలెం గ్రామానికి చెందిన ముగ్గురు గిరిజన యువకుల నుంచి సీఆర్‌టీ పోస్టు ఇప్పిస్తానని ఒకొక్కరి నుంచి రూ.లక్ష చొప్పున మూడు లక్షలు వసూలు చేసినట్టు తెలిసింది. అంతేకాకుండా మరో యువకుడి నుంచి టీచర్ పోస్టు ఇప్పిస్తానని రూ.లక్ష, గుమస్తా పోస్టుకు రూ. 60 వేలు మధ్యవర్తుల సమక్షంలో వసూలు చేసినట్టు సమాచారం. ఇలా తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించేందుకు ఒప్పుకున్న మతం భాస్కర్ పూర్తిగా చెల్లించిన దాఖల్లాలేవు. ఉద్యోగాలు మాట దేవుడెరుగు మా డబ్బులు మాకివ్వండి అంటూ గిరిజన యువత గగ్గోలు పెట్టిన ఫలితం లేకుండా పోయింది. అయితే ఎప్పటికైనా ఎంతో కొంత మొత్తం ఇస్తాడన్న ఆశతో వారు జరిగిన అన్యాయాన్ని బయటకు చెప్పేందుకు రాలేకపోతున్నారు.
- అసెంబ్లీ అభ్యర్థి శిరీషాదేవి భర్త మతం భాస్కర్‌కు నేర చరిత్ర కూడా ఉంది. రాజవొమ్మంగి పోలీసుస్టేషన్‌లో ఆయనపై పలు కేసులు నమోదయ్యాయి.
- 2016లో రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ వద్ద విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఏకే దొరపై దౌర్జన్యానికి పాల్పడ్డాడు. వాహనాలను తనిఖీ చేస్తున్న అతనిపై దాడికి దిగడంతో (ఎఫ్ఐఆర్: 50/2017) అదే పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.
- 2017లో అతని స్వగ్రామం అనంతగిరిలో జీడి మామిడి తోటను దగ్ధం చేశాడు. గ్రామస్తుల సమక్షంలో బాధిత రైతుకు నష్టపరిహారం చెల్లించాలని గ్రామపెద్దలు చెప్పినప్పటికీ అందుకు అంగీకరించనట్టు తెలిసింది. బాధితుల ఫిర్యాదు మేరకు (ఎఫ్ఐఆర్: 15/2017) రాజవొమ్మంగి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు అయింది.
- 2019లో జరిగిన ఎన్నికల సమయంలో రాజవొమ్మంగిలో గొడవకు దిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగించాడన్న అభియోగంపై (ఎఫ్ఐఆర్:47/2019) కేసు నమోదైంది.
- 2022లో అనంతగిరి గ్రామ సమీపంలో అశ్లీల నృత్య ప్రదర్శన, పేకాట, గుండాట నిర్వహించాడన్న అభియోగం మేరకు అతనిపై రాజవొమ్మంగి పోలీసులు (ఎఫ్ఐఆర్: 10/2022) కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఈ కేసులన్నీ కోర్టులో విచారణ దశలో ఉన్నాయి.

'దేవర' చిత్ర యూనిట్‌ను వదలని తేనెటీగలు

- పాడేరు ఘాట్ రోడ్డులో మళ్లీ దాడి
- 24 మందికి గాయాలు
- మినుములూరు పీహెచ్‌సీలో బాధితులకు వైద్యసేవలు
- నిలిచిపోయిన సినిమా షూటింగ్

సాక్షి,పాడేరు: కొరటాల శివ దర్శకత్వంలో హీరో జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న దేవర సినిమా యూనిట్‌ను తేనెటీగలు వదలడం లేదు. పాడేరు ఘాట్‌లోని పోతురాజుస్వామి గుడి సమీపంలో గురువారం మధ్యాహ్నం జూనియర్ ఆర్టిస్టులతో దేవర సినిమాకు సంబంధించిన సన్నివేశాలను అసిస్టెంట్ డైరెక్టర్లు, ఫైట్‌మాస్టర్లు చిత్రీకరిస్తున్నారు. సెట్‌లో మళ్లీ బాంబులు పేల్చడంతో సమీపంలోని చెట్లపై నుంచి ఒక్కసారిగా తేనెటీగలు యూనిట్ సభ్యులపై దాడి చేశాయి. ముఖం, ఇతర శరీర భాగాల్లో వారిని కుట్టడంతో ప్రాణభయంతో పరుగులు పెట్టారు. కిలోమీటర్లు దూరంలో ఉన్న మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బాధితులంతా చేరుకున్నారు. దాడికి గురైన 24మంది బాధితులకు అత్యవసర వైద్యం అందించారు. గుచ్చుకున్న తేనెటీగల ముల్లులను తొలగించారు. దేవర సినిమా షూటింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈనెల 6వతేదీ సోమవారం ఇదే ఘాట్‌లోని ఓనూరు రోడ్డులోని కాఫీతోటలో షూటింగ్ జరుగుతున్న సమయంలో జూనియర్ ఆర్టిస్టులు, టెక్నికల్ సిబ్బందిపై తేనెటీగలు దాడి చేయడం తెలిసిందే. అదేరోజు కూడా బాంబులు పేల్చడంతో దాడి చేయడంతో పలువురు గాయపడ్డారు. దీంతో చిత్రం షూటింగ్‌కు అంతరాయం ఏర్పడింది. ఇప్పుడు మళ్లీ తేనెటీగలు దాడికి పాల్పడటంతో చిత్ర యూనిట్ సభ్యులు గాయపడటంతోపాటు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి ప్రజల మద్దతు



టీడీపీ కుటుంబాలను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ అనంత బాబు



అరకులో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న పార్టీ నేతలు



మద్దిగరువులో టీడీపీ నేతలను ఆహ్వానిస్తున్న చెట్టి వినయ్

అడ్డతీగల: రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజల నుంచి పూర్తి మద్దతు లభిస్తోందని ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. మండలంలోని ఎల్లవరంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన సమక్షంలో గంగవరం మండలం పంద్రప్రోలులో టీడీపీకి చెందిన 20 జెడ్పీటీసీ బేబీరత్నం ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి ఆయన పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. టీడీపీకి చెందిన మడకం ప్రసాద్,కుక్కల గంగన్నదొర ఆధ్వర్యంలో వారంతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోహన్ పాల్గొన్నారు. అసెంబ్లీ అభ్యర్థి ధనలక్ష్మి విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

అరకులోయ రూరల్: టీడీపీ ఖాళీ అయ్యే పరిస్థితి నెలకొందని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్, ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జన్ని నర్సింహమూర్తి తెలిపారు. గురువారం మండలంలో చిన్నలబుడు పంచాయతీ మాలివలస గ్రామానికి చెందిన కిల్లో కృష్ణ,గుంట రామారావుతో టీడీప కార్యకర్తలు భారీగా వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి వారు పార్టీ కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

జి.మాడుగుల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీ, ఇతర పార్టీల నుంచి వైఎస్సార్‌సీపీలో భారీగా చేరుతున్నారని ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి శెట్టి వినయ్ తెలిపారు. బొయితిలి పంచాయతీకి చెందిన టీడీపీ నేతలు మాజీ వైస్ సర్పంచ్ వెలుసూరి చిన్నయ్య, మాజీ వార్డు నంబర్లు లొంబ 'ోరి చిట్టిబాబు, పొత్తూరు దేవన్నదొర, పూజారి కొండబాబు పనసపూరి సింహాచలం ఆయన సమక్షంలో గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అరకు ఎంపీ అభ్యర్థి గుమ్మా తనూజారాణి, పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజులను గెలిపించాలని కోరారు. పోలింగ్ తేదీలోగా టీడీపీ ఖాళీ అయ్యే పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలన్న, మాజీ ఎంపీటీసీ బ్రహ్మలింగం, మాజీ సర్పంచ్ మత్స్యరాస ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ

సాక్షి,పాడేరు:సార్వత్రిక ఎన్నికలకు సంభందించి ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ గురువారంతో ముగిసింది. రంపచోడవరం, పాడేరు,అరకులోయ నియోజకవర్గాల పరిధిలో 11,646మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోగా, ఐదు రోజుల్లో 9,767మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాడేరు నియోజకవర్గంలో 3,170మందికి 3003, అరకులోయలో 3,868 మందికి 3,017మంది, రంపచోడవరంలో 4,408 మందికి 3,742మంది పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకున్నారు. రంపచోడవరంలో గురువారం 66మంది వృద్ధులు,దివ్యాంగులు హోం ఓటింగ్‌ను వినియోగించుకున్నారు.

హోరెత్తిన ఎన్నికల ప్రచారం

- లంబసింగి, తాజంగిలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార ర్యాలీ
- భారీగా తరలివచ్చిన జనం
- టీడీపీ, బీజేపీ, జనసేనకు చెందిన కుటుంబాలు పార్టీలో చేరిక



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, అసెంబ్లీ అభ్యర్థి విశ్వేశ్వరరాజు



ప్రచారం చేస్తున్న అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు అసెంబ్లీ అభ్యర్థి విశ్వేశ్వరరాజు

చింతపల్లి రూరల్: మండలంలో లంబసింగి, తాజంగిలో వైఎస్సార్‌సీపీ అరకు ఎంపీ అభ్యర్థి గుమ్మా తనూజారాణి, పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు గురువారం ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిరావడంతో ర్యాలీ జనసంద్రాన్ని తలపించింది. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తమను గెలిపించి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల మోసపూరిత హామీలను నమ్మి మళ్లీ మోసపోవద్దని సూచించారు. తాజంగిలో పాడేరు జిల్లా నియోజకవర్గ పరిశీలకులు శ్రీకాంత్‌రాజు సమక్షంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన సుమారు 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి అభ్యర్థులు తనూజారాణి, విశ్వేశ్వరరాజు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచులు కొర్ర శాంతి కుమారి, మహేశ్వరి, గెమ్మిల లలిత, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, వైస్ ఎంపీపీలు శారద, వెంగళరావు, కోఆప్షన్ నాజర్‌వలీ, ట్రైకార్ డైరెక్టర్ లోవరాజు, జిల్లా పార్టీ యువజన విభాగ కమిటీ కార్యదర్శి మత్స్యరాజు, మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేతల చేరిక



వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు

పాడేరు : రానున్నది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని నమ్మి వేర్వేరు పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని దీంతో పాడేరు నియోజకవర్గంలో టీడీపీ, ఇతర పార్టీల ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని వైఎస్సార్‌సీపీ పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. గురువారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో మండలంలోని మారుమూల ఐనాడ, సలుగు పంచాయతీలకు చెందిన పలువురు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు మెంబర్లు, పలువురు నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీకి చెందిన ఐనాడ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు వంతెనపు మల్లీశ్వరి, మాజీ సర్పంచ్ రంసల శారదమ్మ, మాజీ వైస్ సర్పంచ్‌లు వంతెనపు తౌడమ్మ, రంసల సన్యాసమ్మ, శోభా పోతురాజు, వార్డు సభ్యులు రంగసింగి చిన సింహాచలం, సింబోని బుల్లమ్మ, దేవి, కె.దేవినాయుడులతో పాటు సుమారు 35 మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉన్నారు. మండల పార్టీ అధ్యక్షుడ సీదరి రాంబాబు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మంగ్లన్నదొర, పార్టీ వాణిజ్య విభాగ జిల్లా ఉపాధ్యక్షుడు దన్నేటి పలాసి రాంబాబు, సర్పంచ్‌లు వంతాల రాంబాబు, గొల్లోరి నీలకంఠం పాల్గొన్నారు.

పశువుల కోసం వెళ్లి గోదావరిలో పడి విద్యార్థి మృతి



జితేంద్రబాబు(ఫైల్)

ఎటపాక : పశువుల కోసం వెళ్లి ప్రమాదవశాత్తు గోదావరిలో పడి ఓ విద్యార్థి దుర్మరణం పాలయ్యాడు. పందువారిగూడెంలో తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన వివరాలివి. గొమ్ముకొత్తగూడెం ఎంపీటీసీ పాయం దేవి కుమారుడు జితేంద్రబాబు(15) గురువారం ఉదయం మరో ఇద్దరితో కలిసి నెల్లిపాక సమీపంలో గోదావరి అవతల ఉన్న పశువులను తోలుకొచ్చేందుకు వెళ్లారు. మరో ఇద్దరు కొలూరి సాంబశివ, పాయం వెంకయ్య నీటిలో ఉన్న గేదెలను ఇవతలి ఒడ్డుకు తోలుతున్నారు. ఆ సమయంలో నీటి ఒడ్డున ఉన్న జితేంద్ర బాబు కూడా నీటిలో దిగడంతో నీటి లోతు తెలియక మునిగిపోయి గల్లంతయ్యాడు. విషయాన్ని విద్యార్థి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకుని జితేంద్ర ఆచూకీ కోసం నీటిలో గాలించగా మధ్యాహ్నానికి మృతదేహం లభ్యమైంది. జితేంద్రబాబు ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఎంపీటీసీ కుటుంబాన్ని జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఉబ్బా సత్యం పరామర్శించారు.

పోలింగ్ విధులపై శిక్షణ

అడ్డతీగల/వీఆర్ పురం/రాజవొమ్మంగి: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ రోజున నిర్వహించాల్సిన విధి విధానాలపై పోలింగ్ సిబ్బందికి అడ్డతీగల, వీఆర్ పురం, రాజవొమ్మంగి మండలాల్లో తహసీల్దార్లు నాగమణి, మౌలానాఫిజిల్, సత్యనారాయణ ఆయా ప్రాంతాల్లో గురువారం అవగాహన కల్పించారు. పోలింగ్ రోజున ఓటు వేసే విధానంతో పాటు ఓటర్ల చేతివేలిపై సిరా చుక్కలు, పేర్లు నమోదు తదితర విధి విధానాలపై అవగాహన కల్పించారు. నెట్‌వర్క్‌లేని ప్రాంతాల్లో రన్నర్స్‌గా వినియోగించాలని, రెండు గంటలకొకసారి ఓటింగ్ సరళిపై సెక్టార్ ఆఫీసర్లు సమాచారం ఇవ్వాలని సూచించారు.

సంక్షేమం, అభివృద్ధే జగన్ అజెండా



యండపల్లివలసలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతిధులు, నాయకులు



కొత్తభల్లుగుడలో ప్రచారం నిర్వహిస్తున్న మండల పార్టీ మహిళ విభాగ జిల్లా అధికార ప్రతినిధి రాధిక



కర్రిముఖిపుట్టులో ప్రచారంలో చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



గుడివాడలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కన్వీనర్లు



జీకే వీధిలో ప్రచారం చేస్తున్న పీలా వెంకటలక్ష్మి, నాయకులు



రత్నంపేటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ రమేష్, జెడ్పీటీసీ నూకరాజు, నాయకులు



పెదబయలులో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



మద్దిగరువులో భారీ ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు



గాంధీనగరంలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు



అభిచర్ల గ్రామంలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



ఎటపాకలో ప్రచారం జెడ్పీటీసీ సుస్మిత, ఎంపీపీ కామేశ్వరి నాయకులు



చొప్పల్లిలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



పెద్దూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

అరకులోయ రూరల్/ముంచంగిపుట్టు/పెదబయలు: అరకు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం జోరుగా జరిగింది. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, చేపట్టిన అభివృద్ధి పనులపై విస్తృత ప్రచారం చేశారు. ప్రచారంలో పాల్గొన్న మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలని కోరారు. ప్రజా సంక్షేమం, అన్ని ప్రాంతాల అభివృద్ధే సీఎం జగన్ అజెండా అని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంలను గెలిపించాలని గ్రామస్తులను కోరారు. అరకులోయలో పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నారావు, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు, పీఏసీఎస్ డైరెక్టర్ పుష్ప, సర్పంచ్ సుస్మిత, యువజన విభాగ జిల్లా అధ్యక్షులు కిరణ్‌కుమార్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. ముంచంగిపుట్టులోని ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు పద్మారావు, ఎంపీపీ సీతమ్మ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్, వైస్ ఎంపీపీ భాగ్యవతి తదితరులు పాల్గొన్నారు. పెదబయలులో జరిగిని ఎన్నికల ప్రచారంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు బొంజుబాబు, అగ్రో డైరెక్టర్ సన్యాసి తదితరులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్(హుకుంపేట)/జి.మాడుగుల/కొయ్యూరు/జీకే వీధి: పాడేరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం విస్తృతంగా జరిగింది. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, చేపట్టిన అభివృద్ధి పనులు, మేనిఫెస్టోపై విస్తృత ప్రచారం చేశారు. ప్రచారంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి సీఎం జగన్ పాలనలో జరిగిందని, ప్రతి గడపకు సంక్షేమ పథకాలు చేరాయన్నారు.చంద్రబాబు మోసపూరిత హామీలను ఎవరూ నమ్మవద్దన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజా రాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజును గెలిపించాలని గ్రామస్తులను కోరారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. పాడేరులో పార్టీ జిల్లా కార్యదర్శి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. జి.మాడుగులలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పార్టీ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి శెట్టి వినయ్, సర్పంచ్ మాలన్న తదితరులు పాల్గొన్నారు. కొయ్యూరులో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు నూకరాజు, ఎంపీటీసీ సభ్యుడు మల్లేశ్వరి, మండల పార్టీ అధ్యక్షుడు బాబులు, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, సర్పంచ్ శ్రీను, ట్రైకార్ డైరెక్టర్ సరస్వతి, ఏఎంసీ డైరెక్టర్ అచ్యుత్, సుధాకర్, అచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు. గూడెం కొత్తవీధిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకురాలు పీలా వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు శివరత్నం, ఎంపీపీ కుమారి, వైస్ ఎంపీపీలు ఆనంద్,దేవుడు, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, సర్పంచ్‌లు సుభద్ర, రామకృష్ణ, లక్ష్మి, నాగేంద్ర, కుమార్, వంశీకృష్ణ, ఎంపీటీసీలు నాగమణి, రాజులమ్మ, జ్ఞానమణి తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం/కూనవరం/ఎటపాక/వీఆర్ పురం/మారేడుమిల్లి/చింతూరు/రాజవొమ్మంగి/వై.రామవరం: రంపచోడవరం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకుల విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, చేపట్టిన అభివృద్ధి పనులు, మేనిఫెస్టోపై అవగాహన కల్పించారు. ప్రచారంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని, వారి ఆర్థిక స్థితిగతులు మారాయన్నారు. సంక్షేమ సారథి జగనన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకొని మరింత సంక్షేమం, అభివృద్ధి పొందుదామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజా రాణి, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రంపచోడవరంలోని ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ బొజ్జయ్య, ఎంపీటీసీలు లక్ష్మి, వెంకటేశ్వర్లుదొర, అన్నవరం డైరెక్టర్ కారుకోడి పూజ, పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రూతూ తదితరులు పాల్గొన్నారు. కూనవరంలోని ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ విజయ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఎ.మరియాదాస్, కన్వీనర్ ఎ.కోటేశ్వరరావు, మేరుకులం, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్లు డి.గంగాధర్‌రావు, ఎ.వెంకట్రామారావు తదితరులు పాల్గొన్నారు. ఎటపాకలోని ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ సుస్మిత, ఎంపీపీ కామేశ్వరి, కన్వీనర్లు వాసు, ప్రశాంత్, సొసైటీ చైర్మన్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. వీఆర్ పురంలోని ఎన్నికల ప్రచారంలో కన్వీనర్ సత్తిబాబు ,జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సత్యనారాయణ, గంగులు, సర్పంచ్ రామారావు, ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానీటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు తదితరులు పాల్గొన్నారు. మారేడుమిల్లిలోని జరిగిన ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ బాలాజీ బాబు, వైస్ ఎంపీపీ రవికుమార్, కన్వీనర్లు అనిల్‌ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ధర్మరాజు, కార్యదర్శి గంగరాజు, ఏఎంసీ డైరెక్టర దూడ స్మిత్, వైస్ సర్పంచ్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.
చింతూరులోని జరిగిన ఎన్నికల ప్రచారంలో సర్పంచ్‌లు కన్నారావు, నాగార్జున, నేతలు మురళి, సీతారామయ్య, రామయ్య, జయరాజు, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు. రాజవొమ్మంగిలోని జరిగిన ఎన్నికల ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ , ఎంపీపీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. వై.రామవరంలోని జరిగిన ఎన్నికల ప్రచారంలో నాయకులు త్రిమూర్తులు,నారాయణరావు, వీరబాబు, చిన్నయ్య, యోగేంద్రం, విజై, రవికుమారి, కళావతి తదితరులు పాల్గొన్నారు.



కారంగుడెంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ సవలం అమల, నాయకులు



లోదొడ్డిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



నెల్లిపూడిలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



వై.రామవరంలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం



గత్తుంలో ప్రచారం చేస్తున్న అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం



గూడలో ప్రచారం చేస్తున్న అరకు ఎంపీ అభ్యర్థి తనూజరాణి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



వట్టివెగిసలో ప్రచారం చేస్తున్న పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు

హుకుంపేట: మండలంలోని గూడ పంచాయతీలో పలు గ్రామాల్లో అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి తనూజారాణి మాట్లాడుతూ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామని, అందరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలని కోరారు. గత్తుం, పట్టం, ఒల్దా, బాకురు పంచాయతీల్లో అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగనన్నతోనే గిరిజనుల అభ్యున్నతి జరిగిందని, ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ ప్రియాంక, వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు శామ్యూల్, సర్పంచ్ వెంకటపూర్ణిమ, ఎంపీటీసీ సుశీల, రామకృష్ణా పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని సొలభం పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ పాడేరు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ మేనిఫెస్టోపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా అన్ని వర్గాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలు చేరాయన్నారు. వెన్నుపోటు రాజకీయాలు చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యని, కల్లబొల్లి మేనిఫెస్టోతో ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఎవరూ నమ్మవద్దన్నారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనూజరాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. సర్పంచ్‌లు హనుమంతరావు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, గృహసారథులు, కన్వీనర్లు తదితరలు పాల్గొన్నారు.

జనం మెచ్చిన నేత జగనన్న

- మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి
- రంపచోడవరం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి
- గ్రామాల్లో ఇంటింటా ప్రచారం



లక్కొండలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి



గొరగుమ్మిలో ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ధనలక్ష్మి

గంగవరం : జనం మెచ్చిన నేత జగన్‌మోహన్‌రెడ్డి అని మళ్లీ ఆయనను సీఎంగా చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రంపచోడవరం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని గంగవరం, లక్కొండ, గొరగొమ్మి గ్రకామాల్లో ఇంటింటా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. పాలనను చేరువ చేసిన జగనన్నతో రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమన్నారు. టీడీపీ, జనసేనవి బూటకపు హామీలని, వాటిని ఎవ్వరూ నమ్మవద్దన్నారు. నియోజకవర్గాన్ని ఎన్నడూలేనివిధంగా ఊహించని స్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. కొండపోడు భూములకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాల మంజూరు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. గంగవరం మండలంలో వివిధ పథకాల కింద రూ.135 కోట్ల లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందన్నారు. గంగవరంలో 24 గంటలు వైద్యసేవలు అందించేందుకు గాను రూ.1.50 కోట్లతో పీహెచ్‌సీ భవనం నిర్మించామన్నారు. ఈవీఎంల ద్వారా ఓటువేసే విధానంపై ఆమె అవగాహన కల్పించారు.ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం, వైస్ఎంపీపీ కె. గంగాదేవి, జిల్లా కార్యదర్శులు, దిండి బాబి, మహిళా అధ్యక్షురాలు శారపు పావని, ఉప సర్పంచ్‌లు పరదా వెంకటేశ్వరరావు దొర, ప్రవీణ్, పండయ్య, రాజారెడ్డి, మన్యం కృష్ణ, అడ్డపల్లి బాబి పాల్గొన్నారు.

సీపీఎం, బీజేపీల ప్రచారం

ముంచంగిపుట్టు: బరడ పంచాయతీ కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సీపీఎం నేతలు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. లేకోన్, దొర తదితరులు పాల్గొన్నారు.

అరుకులోయ టౌన్: మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీజేపీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు జి.వి.ఎల్.నరసింహారావు , పార్టీ అరకు అసెంబ్లీ అభ్యర్థి పాంగి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

హైరిస్క్ గర్భిణుల గుర్తింపు



స్కానింగ్ చేస్తున్న గైనకాలజిస్ట్ హారిక

వై.రామవరం: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో గురువారం 90 మంది గర్భిణులకు ప్రత్యేక ఆరోగ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో వారికి జరిపిన స్కానింగ్, రక్తపరీక్షల ద్వారా 39 మంది హైరిస్క్ గర్భిణులను గుర్తించి ఆస్పత్రిలో చేర్పించారు. గర్భిణులకు ఉచిత భోజనం, రవాణా సౌకర్యాలు కల్పించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ వైద్యాధికారులు, సిబ్బంది, గైనికాలిజిస్ట్ డాక్టర్ హారిక పాల్గొన్నారు. చవిటిదిబ్బలు పీహెచ్‌సీలో వైద్యాధికారులు నరేంద్ర, దినేష్ 65 మంది గర్భిణులకు స్కానింగు నిర్వహించారు.

ధర్మ పరిరక్షణకు కృషి



మాట్లాడుతున్న సత్యనారాయణ

గూడెంకొత్తవీధి: ప్రతి ఒక్కరూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని మండల అర్చక సంఘం అధ్యక్షుడు ఒంద్రంగి సత్యనారాయణ అన్నారు. అసరాడలో దివ్య అవతార్ విశ్వశాంతి జ్యోతిర్మయి ప్రభు ఆశ్రమంలో అర్చకుల సమవేశం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం గొప్పతనాన్ని అందరికి తెలియజేయాలని కోరారు. హైందవ ధర్మాన్ని పరిరక్షించుకోవాలన్నారు. అర్చక సంఘం గౌరవ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు, వీరాస్వామి, ధర్మకర్త రామారావు, సింహాచలం, పరమేశ్, రామారావు,రాజుబాబు, లావణ్య,గీత, సరస్వతి పాల్గొన్నారు.

సకుటుంబ సంక్షేమం

- పేదల ప్రతి అవసరంలో నేనున్నానంటూ చేయూతనందించిన ప్రభుత్వం
- ఆరుగురున్న కుటుంబంలో ప్రతి ఒక్కరికీ అందిన మేలు
- ఇలాంటి ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదని లబ్ధిదారుల హర్షం

రెక్కాడితే గాని డొక్కాడని జీవితం మాది. పుట్టినప్పటి నుంచి కష్టాన్ని నమ్ముకుని జీవిస్తున్నాం. ఎన్ని ప్రభుత్వాలు మారినా పేదల బతుకుల్లో మాత్రం మార్పు **రాలేదు.** పేదవాడిని గత ప్రభుత్వాలు ఓటర్‌గానే గుర్తించా**యి. ఓట్ల** పండగప్పుడే గత ప్రభుత్వాలు పేదలను పలకరిం**చేవి. కానీ** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అలా చేయలేదు. నిత్యం **పేదలతోనే** మమేకం అయి ఉంది. పేదల అభివృద్ధికి ఎంత చేయా**లో అంతా** చేస్తూ.. వారు నిశ్చింతగా బతికే అవకాశం కల్పించి**ంది. మా కుటుం**బం మొత్తం ఊపిరున్నంత వరకు ముఖ్యమంత్రి **వైఎస్ జగన్‌మో**హన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.. అని జీవీఎంసీ 83**వ వార్డు పరిధి** **భీమునిగుమ్మం ప్రాంతానికి చెందిన కటారి జగదీష్, కటారి వెంకటలక్ష్మి తెలిపారు. వారికి కుమార్, హేమంత్, రవితేజ అనే ముగ్గురు పిల్లలున్నారు. వారికి జరిగిన మేలును వారి మాటల్లోనే తెలుసుకుందాం** – అనకాపల్లి

కష్టంలో సుఖమై కంచంలో మెతుకై..


సీటు కవర్లు కుడుతున్న జగదీష్

అనకాపల్లి ఎన్టీఆర్ మైదానం వద్ద సుమారు 30 ఏళ్లుగా చెప్పులు కుడుతూ చాలీచాలని సంపాదనతో ఇంటిల్లిపాదీ బతుకుతున్నాం. కుటుంబాన్ని సాకడం చాలా కష్టంగా ఉండేది. అలాగే రోజులు దొర్లిస్తున్న సమయంలో దేవుడు పంపినట్లు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చింది. ఏ ప్రభుత్వం వస్తే ఏముంది.. మా పేదల బతుకులు ఇంతే అనుకున్నాం. కానీ ఎవరూ ఊహించనట్లు వచ్చిన తొలి నాళ్ల నుంచే మా లాంటి పేదలకు ఆసరాగా సంక్షేమ పథకాలు ప్రారంభించి ఆర్థిక ఊతం అందజేసింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం. దాంతో నా ఒక్కడి రెక్కల కష్టం మీదే సాకాల్సిన నా కుటుంబానికి మరో భుజం తోడైనట్లు అనిపించింది. బతుకు బండి సాఫీగా సాగిపోతోంది. ఇంత కాలం ఏ ప్రభుత్వం అందజేయని పథకాలు నా ఇంటి తలుపు తట్టాయి. నిజంగా అప్పుడు అనిపించింది.. నేను.. నా కుటుంబం కూడా ఇక భయం లేకుండా బతికేయగలమని.. ఆ పథకాలు మా బతుకుల స్థాయిని మరింత పెంచాయి. చర్మకారుల పథకంలో భాగంగా ప్రతి నెల ప్రభుత్వం నాకు రూ.3 వేల పింఛన్ అందజేస్తోంది. 1వ తేదీ తెల్లవారుజామునే వలంటీర్ ఇంటికొచ్చి పింఛన్ అందించేవారు. నా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు బ్యాంక్ ద్వారా ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం చేసింది. ఇప్పుడు నేను వ్యాపారాన్ని మరింత అభివృద్ధి చేసుకున్నాను. నేను ఇప్పటి వరకు రూ.1,44,000 పింఛన్ అందుకున్నాను. నాకు ఆటో ఉండటం వల్ల వాహనమిత్ర పథకం ద్వారా ఏడాదికి రూ.10 వేలు కూడా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందజేస్తోంది.

అందరికీ మేలు.. : నా భార్య వెంకటలక్ష్మి జగనన్న చేదోడు సాయంతో కుట్టుమిషన్ కొనుగోలు చేసుకుని దుస్తులు కుడుతూ కుటుంబానికి ఆసరాగా నిలిచింది. ఆమెకి కూడా ప్రభుత్వం నాలుగు సంవత్సరాలుగా రూ.40 వేలు చేదోడు నిధులు అందజేసి ఆసరా కల్పించింది. మా పెద్ద కుమారుడు కుమార్‌కి జగనన్న వసతి దీవెన, సున్నా వడ్డీ వచ్చాయి. అమ్మఒడి కింద రూ.42 వేలు నేరుగా బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. మా పెద్ద కుమారుడు కుమార్ దువ్వాడ విజ్ఞాన్ కళాశాలలో ఇంజినీరింగ్‌లో (ఈసీఈ) కోర్సులో చేరినప్పుడు ఎలా చదివించాలా? అని బెంగ పడ్డాను. సీఎం జగన్ ప్రభుత్వం వసతి దీవెన, విద్యా దీవెన **పథకాల తాలూకు నగదు నా భార్య ఖాతాలో జమ చేసి ఆదుకుంది. దాంతో మా అబ్బాయి చదువు గురించి నాలో ఉన్న భయం తొలగిపోయింది. ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా మా పెద్ద కుమారుడు ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. ఇప్పుడు బెంగళూరులో బ్యాంకు కోచింగ్ తీసుకుంటున్నాడు. రెం**డో కుమారుడు హేమంత్ ఇంటర్ చదువుతున్న సమయంలో (2021–22) అమ్మఒడి వచ్చింది. ఇంటర్ పూర్తయ్యాక బెంగళూరులోని ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూనే కరస్పాండెంట్‌గా డిగ్రీ చదువుతున్నాడు. కంపెనీలో నెలకు రూ.30 వేలు జీతం వస్తోందంటే అది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చలవే. నా మూడో కుమారుడు రవితేజ అనకాపల్లి సాయికుల్వంత్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ ఏడాది అమ్మఒడి రూ.13 వేలు వచ్చింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి నా కుటుంబం ఎప్పుడూ రుణపడి ఉంటుంది.

ఇలా కుటుంబంలో ప్రతి ఒక్కరికి మేలు చేసిన ప్రభుత్వం గతంలో ఏదైనా ఉందా? అని దివిటీ పెట్టి వెదికినా కనిపించదు. ఇలా మా ఇంటిల్లిపాదికి సాయమందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 63 ఏళ్ల నా తల్లి కటారి సత్యవతికి కూడా వృద్ధాప్య పింఛన్ అందజేస్తోంది. మాకు జగనన్న ఇల్లు కూడా వచ్చింది. ఇంతలా ఆదుకున్న ప్రభుత్వానికి మేము ఏమిచ్చి రుణం తీర్చుకోగలం.. మేమే కాదు ఈ రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం వచ్చాక మాలాంటి కుటుంబాలు ఎన్నో చెప్పలేనన్ని మేళ్లు పొందాయి.. పేదల కోసమే జగనన్న పుట్టాడేమో అనిపిస్తుంది ఆయన పాలన చూస్తుంటే.




చదువుకుంటున్న రవితేజ, హేమంత్


కంప్యూటర్‌లో ఆన్‌లైన్ వర్క్ చేసుకుంటున్న కటారి కుమార్


ఇంటి వద్దే మిషన్ కుడుతున్న వెంకటలక్ష్మి

నాడు వెతలు... నేడు వెలుగులు

పట్నం సోయగం




యలమంచిలిలో పూర్తయిన రైల్వే వంతెన


సోమలింగపాలెంలో అర్బన్ హెల్త్ సెంటర్

మేజర్ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయిన యలమంచిలిని గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గాలికొదిలేసింది. పాలకుల నిర్లక్ష్యం కారణంగా పట్టణ ప్రజలు ఎటువంటి మౌలిక సదుపాయాలకు నోచుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులతో పట్టణం రూపురేఖలు మారిపోయాయి. యలమంచిలి పట్టణంలోనే కాకుండా విలీన గ్రామాల్లో కూడా రోడ్లు, డ్రైయినేజీలు, వీధి దీపాలు, జగనన్న కాలనీలు, అర్బన్ హెల్త్ సెంటర్లు వంటి సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి.

- వైఎస్సార్‌సీపీ హయాంలో ఘనంగా పట్టణాభివృద్ధి
- మెరుగుపడ్డ మౌలిక వసతులు
- ఎమ్మెల్యే కన్నబాబు కృషితో తీరిన తాగునీటి కష్టాలు
- రూ.కోట్లాది అభివృద్ధి పనులు

యలమంచిలి : పట్టణ ప్రజలకు ఎప్పటి నుంచో సమస్యగా మారిన యలమంచిలి ఫ్లైవర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను అప్పటి మహానేత వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేశారు. తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా కాంట్రాక్టర్లకు బిల్లులు సకాలంలో ఇవ్వకుండా తాత్సరం చేయడంతో వంతెన నిర్మాణపు పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే యు.వి రమణమూర్తి రాజు చొరవ తీసుకుని వంతెన సమస్యను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించారు. మిగులు పనులను త్వరితగతిన పూర్తి చేసి వంతెన ప్రారంభించి ప్రజల రాకపోకలకు మార్గం సుగమం చేశారు.

ప్రజావైద్యం..ప్రజల చెంతకు...

తులసీనగర్‌లో రూ.2 కోట్ల రూపాయలతో అత్యాధునిక సౌకర్యాలతో ప్రజలకు అన్ని రకాల వ్యాధులకు సకాలంలో వైద్యం అందించే విధంగా ప్రభుత్వం నూతన సీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను నిర్మించింది. దీంతో ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలను విస్తరించింది.

అర్బన్ హెల్త్ సెంటర్లు

పట్టణం పరిధిలో ఉన్న విలీన గ్రామాలైన సోమలింగపాలెం, పెదపల్లి గ్రామాల్లో 2 కోట్ల రూపాయలతో అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మించి, అవసరమైన సిబ్బందిని నియమించడంతో పాటు, మందులు కూడా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

ఇంటింటికీ 'జల' ధారలు

గతంలో యలమంచిలి **పట్టణా**నికి ఎస్.రాయవరం **మం**డలం సోముదేవుని**పల్లి** వద్ద ఉన్న వరహానది రిజర్వాయర్ నుంచి పైపుల ద్వారా సుమారు 30 కిలోమీటర్ల దూరం నుంచి ప్రజలకు తాగునీటిని అందిం**చే**వారు. అక్కడ ఏ సమస్య **తలె**త్తినా పట్టణంలో ప్రజ**లకు తాగు**నీరు అందేది కాదు. ప్రస్తు**తం వైఎస్సార్‌సీపీ** ప్రభుత్వంలో ఎమ్మెల్యే చొరవ తీసుకొని రూ.102 కోట్లతో పట్టణంలో భారీ మంచి నీటి పథకం ద్వారా ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు అందించే ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి.

రైతుల కోసం అగ్రి ల్యాబ్

నియోజకవర్గంలో రైతులు నాసిరకం విత్తనాలతో మోసపోకుండా విత్తన పరిశోధన కేంద్రాన్ని అగ్రి టెస్టింగ్ ల్యాబ్, ఆక్వా కల్చర్ పరిశోధన కేంద్రాన్ని పట్టణంలో రామ్‌నగర్‌లో సుమారు రూ.80 లక్షలతో ప్రభుత్వం నిర్మించింది. నాలుగు మండలాల రైతులు వ్యవసాయ పరిశోధన కేంద్రాల ద్వారా ఎప్పటికప్పుడు తమకు అవసరమైన సేవలు పొందుతున్నారు.

మురుగునీటి సమస్యకు చెక్

పట్టణంలో మురుగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వంలో అమృత్ 2లో భాగంగా రూ.40 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అన్ని విధుల్లో డ్రైయినేజీలు, కల్వర్టులు, సీసీ రోడ్లు నిర్మాణం జరిగింది.

ప్రతి కుటుంబానికి సొంతింటి కల నెరవేరేలా...

పట్టణంలో యర్రవరం వద్ద 432 టిడ్కో గృహాలను ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి అధునాతనమైన సౌకర్యాలు కల్పించింది. జాతీయ రహదారి పక్కనే రూ.లక్షలు విలువ చేసే స్థలాల్లో నిర్మించి పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడం జరిగింది. యలమంచిలి పట్టణంలో విలీన గ్రామాల్లో కూడా జగనన్న కాలనీల ద్వారా పేదలకు ఇళ్లు మంజూరు చేయడం జరిగింది.

స్టేషన్ రోడ్డు విస్తరణ

స్టేషన్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రూ.4 కోట్లతో రోడ్డుకు మరమ్మతులు చేపట్టడంతో పాటు రోడ్డు మధ్యలో ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసి మొక్కలు నాటడం జరిగింది. అలాగే ఇరువైపులా కల్వర్టుల నిర్మాణం, విద్యుద్దీపాలు ఏర్పాటు చేసింది.

ఆహ్లాదకరంగా పార్కులు

పట్టణ నడిబొడ్డులో ఉన్న కొమ్మాయిగుండం చెరువు, **ద్వా**రకానగర్‌లో త్రిమూర్తులు స్వామి వారు గుడి **వద్ద** ఉన్న చెరువును రూ.2 కోట్లతో ఆధునీకరించి **పట్ట**ణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో **పా**ర్కులను అందంగా నిర్మాణం చేపట్టారు. ఉద**యం**, సాయంత్రం వేళల్లో ప్రజలకు ఉపయుక్తంగా **వా**కింగ్ ట్రాక్ నిర్మాణం, వాటిలో ఓపెన్ జిమ్‌లు, పిల్ల**లకు ఆ**ట వస్తువులను ఏర్పాటు చేయడం జరిగింది.


రామ్‌నగర్ హైవే వద్ద నూతనంగా నిర్మించిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్


పట్టణంలో కొమ్మాయిగుండం చెరువును అభివృద్ధి


యలమంచిలిలో పేదలకు నిర్మించి ఇచ్చిన టిడ్కో ఇళ్లు

వైఎస్సార్‌సీపీ హయాంలో పట్టణాభివృద్ధి ఇలా...

- ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీటిని అందించేందుకు రూ.102 కోట్లతో భారీ మంచినీటి పథకం పనులు
- రూ. 40 కోట్లతో అండర్ గ్రౌండ్ శాశ్వత మురుగునీటి సమస్య పరిష్కారానికి అమృత్.2 ద్వారా ప్రణాళిక.
- రూ.35 కోట్లతో యలమంచిలి ఫ్లైవైర్ నిర్మాణం పూర్తి
- రూ.2 కోట్లతో తులసీనగర్‌లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్
- పెదపల్లి, సోమలింగపాలెంలో రూ.2 కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణం.
- రూ.80 లక్షలతో అగ్రి టెస్టింగ్ ల్యాబ్ నిర్మాణం
- రూ 2 కోట్లతో పట్టణంలో కొమ్మాయిగుండం, సన్యాసమ్మ చెరువు ఆధునీకరణ
- గడప గడపకు మన ప్రభుత్వంలో రూ.4 కోట్లతో సీసీ రోడ్లు, కల్వర్టులు, డ్రైయినేజీల నిర్మాణం
- నాడు–నేడులో తులసీనగర్ బాలికోన్నత పాఠశాలను బాలికల కళాశాలగా అప్‌గ్రేడ్, కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తులసీనగర్‌లో బాలికల ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం
- రూ.4 కోట్లతో రైల్వేస్టేషన్ రోడ్డు విస్తరణ పనులు పూర్తి

ఎన్టీఆర్ వేవ్‌తో ఐదుసార్లు..


రెడ్డి సత్యనారాయణ

మాడుగుల రూరల్: మాడుగుల నియోజకవర్గం నుంచి వరుసగా ఐదు సార్లు శాసన సభ్యునిగా గెలుపొందారు రెడ్డి సత్యనారాయణ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన మాడుగుల సమితి పరిధిలో గల చీడికాడ మండలం పెదగోగాడ అనే కుగ్రామంలో జన్మించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఎన్టీఆర్ పిలుపు మేరకు 1983లో ఉద్యోగానికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారాడ గ్రామానికి చెందిన అల్లు భానుమతి మాడుగుల అభ్యర్థిగా నామినేషన్ వేసినా అప్పట్లో ఓటరు జాబితాలో ఆమె పేరు లేకపోవడం వల్ల ఎన్నికల అధికారులు తిరస్కరించారు. ఆమెకు డమ్మీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన రెడ్డి సత్యనారాయణకు టీడీపీ సకాలంలో బీ ఫారం ఇవ్వకపోవడంతో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెసు పార్టీ అభ్యర్థి వారాడ నారాయణమూర్తి (బొడ్డు నారాయణమూర్తి) మీద 16,882 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. దీంతో ఆయన దశ తిరిగింది. ఆ తర్వాత ఆయన 1985, 1989 ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. 1989లో ఎన్టీఆర్ మంత్రి వర్గంలో పాడి పరిశ్రమ, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ మంత్రిగా కూడా పని చేశారు. తర్వాత 1994, 1999 ఎన్నికల్లో కూడా గెలిచారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యునిగా పనిచేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందినా ఆయన ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించారు. సామాన్య జీవితం గడిపారు. బస్సు లేదా ద్విచక్ర వాహనం మీదే తిరిగేవారు. ప్రస్తుతం రెడ్డి సత్యనారాయణ వయస్సు 93 సంవత్సరాలు. ఆయన చీడికాడ మండలం పెదగోగాడలో కుటుంబ సభ్యులతో నివసిస్తున్నారు.


గోవాడ చక్కెర... పచ్చని గ్రామాల పట్టుచీర

జిల్లాకే మకుటాయమాన**మైన** ఏకైక ప్రభుత్వ చక్కెర కర్మా**గారం..** రైతులు వరదాయనిగా **పంచ** నదులు, ఆధ్యాత్మిక పరిమ**ళాలు** పంచుతున్న పురాతన దే**వాలయా**లు... విద్యా సుగంధం వెదజల్లుతున్న విద్యాల**యాలు...** ఇదీ చోడవరం ముఖచి**త్రం..** పూర్తిగా వ్యవసాయాధిర**త** ప్రాంతమైన చోడవరం **నియోజక**వర్గం అల్లూరు మన్యానికి **విశాఖ** నగరానికి మధ్య ముఖ్య **పట్టణ కేం**ద్రంగా ప్రత్యేకత సంతరిం**చుకుంది.**



చోడవరం: చోళరాజుల పాలించిన ప్రాంతం ఇది. పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఇక్కడి ప్రజల జీవనం సాగుతోంది. ఈ నియోజకవర్గంలో 80 శాతం మంది రైతులే ఉన్నారు. స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంతోపాటు ప్రాచీన దేవాలయాలు ఉండటంతో చోడవరం ఒక పుణ్యక్షేత్రంగా భాసిల్లుతోంది. స్వాతంత్ర్య పోరాట ఉద్యమంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చోడవరం మండలం తిమ్మన్నపాలెంలో జన్మించారు. ఇదే ఊరు సీతారామరాజు తల్లి పుట్టినిల్లు. అల్లూరి స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీజీ ఉద్యమంలో అనేక మంది ఈ ప్రాంత వాసులు పాల్గొన్నారు.

- సస్యశ్యామలం చేస్తున్న పంచ నదులు
- పురాతన ఆలయాలతో ఆధ్యాత్మిక శోభ
- ప్రధాన పంటగా చెరకు
- విద్యా కేంద్రంగా ఖ్యాతి
- మన్యం – విశాఖ నగరం మధ్య ముఖ్య కేంద్రంగా చోడవరం ప్రసిద్ధి



రాజకీయ పోరు

చోడవరం నియోజకవర్గంలో మొదట్నుంచీ **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఇక్కడ గెలిచారు. కందర్ప రామేషం, వేచ**లపు పాలవెల్లి, అర్జాపురం శాస్త్రి ప్రాతినిధ్యం వహించారు. 1983లో టీడీపీ ఆవిర్భవించిన తర్వాత ఆ పార్టీకి కంచుకోటగా మారింది. తొమ్మిది సార్లు ఎన్నికల్లో ఆరుసార్లు టీడీపీ అభ్యర్థులే ఇక్కడ గెలిచారు. మూడుసార్లు గూనూరు ఎర్రునాయుడు (మిలట్రీ), ఒక సారి గంటా శ్రీనివాసరావు, రెండు సార్లు కేఎస్ఎన్ఎస్ రాజు, కాంగ్రెస్ పార్టీ నుంచి బలిరెడ్డి సత్యారావు రెండు సార్లు గెలుపొందారు. నియోజకవర్గ చరిత్రలోనే వైఎస్సార్‌సీపీ నుంచి కరణం ధర్మశ్రీ 2019లో 28,500 ఓట్ల మెజార్టీతో గెలిచారు, అత్యధికంగా 90 వేలకు పైగా కాపు ఓటర్లు ఉన్నారు. ఆ తర్వాత మేజర్ కులాలుగా ఎస్సీ, యాదవులు, వెలమ ఉన్నాయి. గతంలో కులాలు కంటే పార్టీలకే బలాబలాలు ఉండేవి. అందుకే వెలమ సామాజిక వర్గానికి చెందిన మిలట్రీ నాయుడు మూడు సార్లు టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999 తర్వాత కుల ప్రభావం ఎక్కువ చూపడంతో కాపు కులస్తులైన బలిరెడ్డి సత్యారావు, గంటా శ్రీనివాసరావు, కరణం ధర్మశ్రీ గెలుపొందారు. ఈ దఫా ఎన్నికల్లోనూ కుల ప్రభావం ఎక్కువగా చూపే అవకాశం ఉంది.


ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ


మాజీ ఎమ్మెల్యే రాజు

- 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీపై టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు 942 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.
- 2019 ఎన్నికల్లో.. టీడీపీ అభ్యర్థి రాజుపై వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కరణం ధర్మశ్రీ 28,637 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.
- 2009లో ప్రజారాజ్యం, కాంగ్రెస్ పార్టీల నుంచి కాపు కులానికి చెందిన అభ్యర్థులు నిలబడగా, టీడీపీ అభ్యర్థి రాజు 1,128 ఓట్లతో గెలుపొందారు.

ఓటర్ల వివరాలు

మొత్తం ఓటర్లు	:	2,17,484
పురుషులు	:	1,05,614
స్త్రీలు	:	1,11,863
ఇతరులు	:	7



నియోజకవర్గ స్వరూపం

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనే చోడవరం నియోజకవర్గం ఉండేది. అప్పట్లో చోడవరం, కె.కోటపాడు సమితులు చోడవరం నియోజకవర్గంలో ఉండేవి. రాష్ట్రం విడిపోయి ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడ్డాక చోడవరం తోపాటు ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో గొంప గ్రామం పేరుతో గొంప నియోజకవర్గంగా కొంత కాలం ఉంది. 2009లో పునర్విభజన తర్వాత చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాలు కలిపి చోడవరం నియోజకవర్గంగా ఏర్పడింది. అనకాపల్లి, నర్సీపట్నం, మాడుగుల, పెందుర్తి, పాడేరు నియోజకవర్గాలు సరిహద్దులుగా ఉన్నాయి.

నియోజకవర్గం ప్రత్యేకతలు

- బ్రిటిషు లెఫ్టినెంట్ గవర్నర్ హార్డింజ్ ఈ ప్రాంతంలో పన్నులు వసూలు చేయడానికి వచ్చినప్పుడు ఆయన విశ్రాంతి కోసం నిర్మించిన రెస్ట్ హౌస్ ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉంది.
- ఇక్కడ రాష్ట్రంలో అతిపెద్ద సహకార చక్కెర కర్మాగారం గోవాడలో ఉంది. 24 వేల మంది చెరకు రైతులు సభ్యులుగా ఉన్నారు.
- శారదా, పెద్దేరు, బొడ్డేరు, తాచేరు, సర్పా నదులు చోడవరం నియోజకవర్గం మీదుగా ప్రవహిస్తున్నాయి.
- కాణిపాకం తర్వాత రాష్ట్రంలో 250 ఏళ్ల నాటి స్వయంభూ విఘ్నేశ్వర స్వామి ఆలయం చోడవరంలోనే ఉంది.
- చోళరాజు కాలంలో నిర్మించిన ప్రాచీన స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయం, గోశాల ఉంది.
- వడ్డాదిలో కొండపై ఎంతో ప్రాచీన వేంకటేశ్వర స్వామి ఆలయం ఉంది.
- 10 వేల ఎకరాలకు సాగునీరందించే కల్యాణపులోవ రిజర్వాయరు ఉంది.
- మహాశివరాత్రి రోజున పవిత్ర స్నానాలు ఆచరించే పోతురాజుబాబు కల్యాణపులోవ రావికమతంలో ఉంది.
- చోడవరం, మాడుగుల నియోజకవర్గాలకు ప్రధాన ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్, వృత్తి నైపుణ్య సంస్థ, డిగ్రీ, పీజీ కాలేజీలన్నీ ఇక్కడే ఉన్నాయి.

బలంగా అధికార పార్టీ

సంక్షేమ పాలనలో అధికార పార్టీ గ్రామగ్రామాన బలంగా వేళ్లూనుకుంది. అందరితో ఎంతో సౌమ్యంగా ఉండే ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. వారితో మమేకమై సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో చొరవ చూపుతున్నారు. దాంతో పార్టీకి మరింత ఆదరణ పెరుగుతోంది. ఇందుకు భిన్నంగా వర్గపోరులో నలిగిపోతున్న టీడీపీలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్‌రాజు నాలుగేళ్లుగా ప్రజలకు దూరమయ్యారు. పదవి యావతో ఎన్నికల సమయంలో ప్రత్యక్షమయ్యారని అపవాదు ఉంది. నిత్యం ప్రజలతో ఉండే ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాతయ్యబాబు, గూనూరు మల్లునాయుడు టికెట్ రాలేదన్న అసంతృప్తితో రగిలిపోతున్నారు.

Published and Printed by, V. Murali on behalf of Jagati Publications Limited, Published at D. No. 49-5-9, Lalitha Nagar, Beside Daliraju Super Market, Visakhapatnam - 530 016, Printed at Jagati Publications Limited, Survey No. 86/10, Madhurwada Village, Visakhapatnam MCV Limits, Visakhapatnam District; Editor: V Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0891-2715202-05, Fax No. 0891-2715205, RNI Regn No. APTEL/2008/23803.